


ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, | సోమవారం నవంబర్ 16,2026

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గారి విగ్రహానికి 73వ వారం జ్జనమాల సమర్పించిన....

బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్ .....



బీబీనగర్: 15/నవంబర్ (విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ బాబు రావు గారి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గారి విగ్రహానికి 73వ వారం జ్జనమాల సమర్పించినారు

డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గారి ఆలోచన విదానాన్ని, ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి ఈ జ్ఞాన మాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని నేటీ యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరించి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అంబేద్కర్ తన యొక్క జ్జానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు అన్నారు. నేటి యువత మహనీయుల అడుగు జాడల్లో నడవాలని అన్నారు . ప్రజలందరూ ఈ జ్జానమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు

రైతుల హక్కుల కోసం ఎర్రజెండా పోరాట, వారసత్వాన్ని కాపాడుకోవాలి:

కార్పొరేట్ అనుకూల విధానాలతో వ్యవసాయ రంగానికి నష్టం.
కేంద్ర ప్రభుత్వ విధానాలపై బృందా కారత్ విమర్శ.
మహిళా రైతులకు గుర్తింపు, భూసంస్కరణలు అమలు చేయాలని డిమాండ్.

ఉమ్మడి నల్లగొండబ్యూరో, (విజన్ ఆంధ్ర)



నల్లగొండ గడ్డపై జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని మతతత్వ రాజకీయాలకు ఆపాదించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకురాలు బృందా కారత్ పిలుపునిచ్చారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ప్రాంగణంలో 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఆదివాసీ నాయకుడు,

స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. జల్,జంగిల్,జమీన్ హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు.

తెలంగాణ పోరాటం రైతాంగ విముక్తి కోసమే...

కిసాన్ సభ ఏర్పడిన నాటి నుంచి 90 ఏళ్లుగా ఎర్రజెండా రైతులు,వ్యవసాయ కార్మికులు,గ్రామీణ పేదల పక్షాన నిలిచిందని బృందా కారత్ అన్నారు.కాశ్మీర్ నుంచి కేరళ వరకు,బెంగాల్‌లో తెభాగా పోరాటం నుంచి మహారాష్ట్రలో వార్లీ తిరుగుబాటు వరకు, దేశవ్యాప్తంగా జరిగిన రైతాంగ పోరాటాల్లో ఎర్రజెండా నాయకత్వం వహించిందని వివరించారు.నల్లగొండ జిల్లాలో నిజాం పాలనకు, భూస్వామ్య దేశ్‌ముఖ్‌ల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,చారిత్రాత్మకమైందన్నారు.మూడు వేలకుపైగా గ్రామాలను భూస్వామ్య బంధనాల నుంచి విముక్తి చేసి, దున్నేవాడికి భూమి దక్కాలనే లక్ష్యంతో ఆ పోరాటం సాగిందని పేర్కొన్నారు.తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ,పుచ్చలపల్లి సుందరయ్య,మల్లు స్వరాజ్యం తదితరుల సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ,ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.అది మతపరమైన పోరాటం కాదని, భూస్వామ్య దోపిడీ నుంచి రైతాంగ విముక్తి కోసం సాగిన లౌకిక పోరాటమని స్పష్టం చేశారు. పేజీ 7లో

ఉమ్మడి నల్లగొండ జిల్లా

రైతులకు పరిహారం ఇవ్వలేరు... సమ్మిట్‌కు రూ.50 కోట్లా?

-గ్లోబల్ సదస్సుతో రాష్ట్రానికి ఒరిగిందేమిటి?
-పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధిపై సమగ్ర నివేదిక ఇవ్వాలి
-మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి డిమాండ్

యాదగిరిగుట్ట, నవంబర్ 15(విజన్ఆంధ్ర)

రైతులకు నష్టపరిహారం చెల్లించలేని దుస్థితి.. సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీల అమలుకు నిధుల కొరత అంటూ పదేపదే చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు ఏకంగా రూ.50 కోట్లు ఖర్చు చేయడంపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోలేని ప్రభుత్వం అంతర్జాతీయ సదస్సుల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ వల్ల తెలంగాణ ప్రజలకు కలిగిన ప్రయోజనాలేమిటో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్ని దేశాల ప్రతినిధులు హాజరయ్యారు? ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి? ఎంతమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి? అనే వివరాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. ఎలాంటి స్పష్టమైన ప్రయోజనాలు లేకుండా రూ.50 కోట్లు ఖర్చు చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రచారానికేనన్న అభిప్రాయం ప్రజల్లో నెలకొందన్నారు. అంతర్జాతీయ సదస్సు కావడంతో వివిధ దేశాల ప్రతినిధులకు వేదికపై ప్రాధాన్యం ఉంటుందని భావించామని, కానీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఏఐసీసీ నాయకులే వేదికపై కనిపించడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. అంతర్జాతీయ సదస్సు ముసుగులో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించుకున్నట్లుగా ఉందని



విమర్శించారు.ఒకవైపు రైతులకు నష్టపరిహారం అందక ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు హామీలు అమలుకు నోచుకోక ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రూ.50 కోట్లు ఖర్చు చేసి నిర్వహించిన సదస్సు ద్వారా రాష్ట్రానికి వచ్చిన వాస్తవ ప్రయోజనాలపై ప్రభుత్వం సమగ్ర నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాధనంతో నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చు, వచ్చిన పెట్టుబడులు, భవిష్యత్తులో కలగనున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.

విప్లవాల ఖిల్లాలో మళ్లీ ఎర్రజెండా:

నల్లగొండ నుంచి ఢిల్లీ దాకా రైతాంగ పోరుబాట.
36వ జాతీయ మహాసభతో రగిలిన పోరాట స్ఫూర్తి.

ఉమ్మడి నల్లగొండ బ్యూరో, (విజన్ ఆంధ్ర)

నల్లగొండ జిల్లా...ఈ పేరు వింటేనే తెలంగాణ గుండెల్లో ఒక చరిత్ర స్పందిస్తుంది. భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం రైతులు తుపాకీ పట్టిన నేల ఇది.దొరల గడీలను బద్దలు కొట్టి,పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పురిటిగడ్డ ఇది.ఆ చరిత్రకు సాక్షిగా నిలిచిన నల్లగొండ ఖిల్లా మరోసారి ఎరుపెక్కింది.90 ఏళ్ల తర్వాత అదే స్ఫూర్తి,అదే నినాదం, అదే ఎర్రజెండా చేతబూని నల్లగొండ పురవీధుల్లో వేలాది మంది రైతులు కదం తొక్కారు.అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా జరిగిన మహాప్రదర్శన కేవలం ఒక ఊరేగింపు కాదు,ఇది భవిష్యత్తు పోరాటాలకు



సంకేతం. పేజీ 2లో

విప్లవాల ఖిల్లాలో మళ్లీ ఎర్రజెండా:









నాలుగు కిలోమీటర్ల ఎర్ర సముద్రం

నవంబర్ 15 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మర్రిగూడ బైపాస్ నుంచి మొదలైన ప్రదర్శన ఎన్జీ కళాశాల వరకు నాలుగు కిలోమీటర్ల మేర సాగింది. మొత్తం దారి పొడవునా ఎటుచూసినా ఎర్రజెండాలే. కొడవలి సుత్తి గుర్తుతో, "కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అమ్మొద్దు", "కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి", "స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి"అనే నినాదాలతో నల్లగొండ దద్దరిల్లిపోయింది.

ఈ ప్రదర్శనకు దేశం నలుమూలల నుంచి రైతులు వచ్చారు.పంజాబ్ నుంచి పగ్గాలు ధరించిన రైతులు, కేరళ నుంచి ముండు కట్టుకున్న రైతులు,మహారాష్ట్ర నుంచి దోతీ ధరించిన రైతులు, తమిళనాడు,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రైతులు ఒక్కచోట చేరారు.భాషలు వేరైనా,యాసలు వేరైనా వారి బాధ ఒక్కటే,వారి పోరాటం ఒక్కటే.

ఎందుకు నల్లగొండలోనే మహాసభ?

ఏఐకేఎస్ చరిత్రలో నల్లగొండకు ఒక ప్రత్యేక స్థానం ఉంది.1946-51 మధ్య సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఏఐకేఎస్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది.నిజాం రజాకార్లకు,దొరలకు వ్యతిరేకంగా రైతులు సాయుధమై పోరాడినప్పుడు ఆ పోరాటానికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టు పార్టీ, దాని రైతు విభాగమైన అఖిల భారత రైతు సంఘమే.చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి అమరవీరులు నల్లగొండ గడ్డపైనే ఉద్భవించారు. ఏఐకేఎస్జాతీయ మహాసభను నల్లగొండలో పెట్టడం వెనుక ఉన్న వ్యూహం ఇదే.

రైతాంగంలో మళ్లీ ఆ సాయుధ పోరాట స్ఫూర్తిని నింపడం. నేడు కార్పొరేట్ శక్తులు చేస్తున్న దోపిడీని నాటి దొరల దోపిడీతో పోల్చి,మరో పోరాటానికి రైతాంగాన్ని సిద్ధం చేయడం.

సాంస్కృతిక ప్రదర్శనల జాతర

ఈ మహాప్రదర్శనను ఒక ఉద్యమంలా కాకుండా ఒక పండుగలా మార్చాయి సాంస్కృతిక బృందాలు. ముందు వరుసలో రెడ్ షర్ట్ వాలంటీర్లు క్రమశిక్షణతో కవాతు చేస్తూ ఉంటే,వారి వెనుక ఆదివాసీల దింసా నృత్య బృందాలు ఉత్సాహాన్ని నింపాయి.ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ యువతులు తమ సంప్రదాయ దుస్తుల్లో చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది.

మహిళా రైతులు చేసిన కోలాటం లయబద్ధంగా సాగింది.పురుషులు చేసిన చెక్క భజన,చిరుత భజనల హోరు,డప్పు చప్పుళ్లు,డీజే సప్పుళ్లతో నల్లగొండ పురవీధులు మారుమోగాయి. అన్నింటికంటే ప్రత్యేక ఆకర్షణ ఎడ్లబండ్ల ప్రదర్శన.దాదాపు 50 ఎడ్లబండ్లను రంగురంగులతో అలంకరించి, పాతకాలపు వ్యవసాయ పనిముట్లు,ఎడ్లకు అలంకరించిన గజ్జెలతో ఊరేగించడం గ్రామీణ వ్యవసాయ సంస్కృతిని గుర్తు చేసింది.ఆధునిక ట్రాక్టర్ల కాలంలో ఎడ్లబండ్లను చూడటం పట్టణ ప్రజలకు కనువిందు చేసింది.

కార్పొరేట్ వ్యతిరేక పోరు- దిష్టిబొమ్మ దగ్ధం

ప్రదర్శనలో అత్యంత ఆకర్షణీయమైన ఘట్టం కార్పొరేట్ వ్యతిరేక ప్రదర్శన. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ రంగం కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళు తోందని,అంబానీ,అదానీ లాంటి కార్పొరేట్ శక్తులు వ్యవసాయాన్ని శాసిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి గుర్తుగా భారీ దిష్టిబొమ్మలను ఏర్పాటు చేసి,ఎన్జీ కళాశాల దగ్గర వాటిని దగ్ధం చేశారు. "కార్పొరేట్ కంపెనీలు కాదు, రైతే రాజు"అనే నినాదం మార్మోగింది.

తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు

ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సమస్యలపై కూడా విస్తృతంగా చర్చ జరిగింది. నల్లగొండ జిల్లా రైతులు ఇప్పటికీ ఫ్లోరైడ్ సమస్య, సాగునీటి కొరత,అప్పుల బాధతోసతమతమవుతున్నారు. పత్తి,మిర్చి,వరి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు.కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడం,రైతు భీమా, రైతుబంధు లాంటి పథకాలు కౌలు రైతులకు అందకపోవడం ప్రధాన సమస్యగా ఉంది.

అఖిల భారత రైతు సంఘం జాతీయ నాయకులు మాట్లాడుతూ,కేంద్రం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాది పాటు పోరాడి వెనక్కి పంపించిన స్ఫూర్తిని గుర్తు చేశారు.ఆ పోరాటంలో 750 మంది రైతులు అమరులయ్యారని,వారి త్యాగాలను వృధా కానివ్వబోమని ప్రకటించారు. ఇప్పుడు మళ్లీ పరోక్షంగా అదే చట్టాలను అమలు చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

మహాసభలో ప్రధాన తీర్మానాలు

నల్లగొండ మహాసభలో ఏఐకేఎస్ అనేక కీలక తీర్మానాలను ఆమోదించనుంది.వాటిలో ప్రధానమైనవి:

అన్ని పంటలకు సి 2+50 శాతం సూత్రం ప్రకారం కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి.విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి. రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగించాలి.రైతు వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను ప్రైవేట్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వ రంగంలో అమలు చేయాలి.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి,అన్ని పథకాలు వర్తింపజేయాలి.వ్యవసాయ రుణాలను మాఫీ చేసి,వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి.

మహిళా రైతుల పాత్ర

ఈ మహాప్రదర్శనలో మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం.

వ్యవసాయ పనుల్లో 60 శాతం కంటే ఎక్కువ పని మహిళలే చేస్తున్నా,వారికి భూమిపై హక్కు లేదు,పథకాల్లో గుర్తింపు లేదు.మహిళా రైతులకు ప్రత్యేక గుర్తింపు, భూమిపై హక్కు కల్పించాలని ఈ మహాసభ వేదికగా డిమాండ్ చేశారు.

ప్రజా సంఘాల మద్దతు

ఈ మహాప్రదర్శనకు నల్లగొండ పట్టణ ప్రజలు బ్రహ్మరథం పట్టారు.దారి పొడవునా యుటిఎఫ్,సిఐటీయు, ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,మహిళా సంఘాలు,కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు నిలబడి పూలవర్షం కురిపించాయి. తాగునీటి ప్యాకెట్లు,మజ్జిగ ప్యాకెట్లు అందించి తమ సంఘీభావాన్ని తెలిపాయి. ఇది కేవలం రైతుల ప్రదర్శన కాదు,ప్రజలందరి ప్రదర్శన అనే భావన కలిగించింది.

భవిష్యత్ పోరాటాలకు నాంది

నల్లగొండ మహాప్రదర్శన కేవలం ఒక ప్రదర్శనగా ముగిసిపోలేదు.ఇది భవిష్యత్తులో జరగబోయే పెద్ద పోరాటాలకు నాంది పలికింది. 2026-27లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే నూతన వ్యవసాయ విధానాలను అడ్డుకోవడానికి,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి రైతు సమస్యలను పరిష్కరించడానికి ఏఐకేఎస్ నల్లగొండ నుంచే పిలుపునిచ్చింది.విప్లవాల ఖిల్లా నల్లగొండ మరోసారి తన చరిత్రను పునరావృతం చేసింది.నాటి సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి రైతాంగ పోరాటంలో నింపింది.

ఎర్రజెండాల రెపరెపలతో,రైతు నినాదాల హోరుతో నల్లగొండ పట్టణం చరిత్రలో నిలిచిపోయే ఒక ఘట్టానికి వేదికైంది.

శ్రీ డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ కు ఘనంగా సన్మానం

నల్గొండ,15-11-2026, (విజన్ ఆంధ్ర)

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ఆర్టిఐ (=×) మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ ను షాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ గత ఐదు సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాల్లోనూ బహుజన ఉద్యమాలను



పేద ప్రజల కోసం పోరాట పటిమ కలిగిన వ్యక్తి అని ఐదు సంవత్సరాలుగా ఆర్టిఐ సంఘాన్ని స్థాపించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్నటువంటి అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజలను చైతన్యం చేసినటువంటి వ్యక్తి అని కొనియాడారు మన నియోజకవర్గం వ్యక్తి జిల్లా స్థాయిలో మానిటరింగ్ సభ్యులుగా ఎన్నిక కావడం హర్షణీయమని అన్నారు మీరు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ చాలా విషయాల్లో సమస్యలు పరిష్కరిస్తూ ముందు ముందు మరొన్నో పదవులు పొందాలని ఆశిస్తున్నాను ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, అప్పం వీరయ్య ,డాక్టర్ బాషా నాయక్ ,గడిగ విజయభాస్కర్, చెరుకు నాగరాజు, బుషరాజు నిరంజన్, కొమ్ము శైలేందర్ ,సైదులు ,లైబ్రరీయన్ శారద గారు తదితరులు పాల్గొన్నారు

ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలి

బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాడురంగారెడ్డి

స్వాములకు అన్నప్రసాద వితరణకు రూ. లక్ష ప్రకటన

మండలకాలం పాటు సాయిబాబా ఆశ్రమంలో అన్నప్రసాద వితరణ

త్రిపురారం, నవంబర్ 15(విజన్ఆంధ్ర):

ప్రజలు ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. త్రిపురారం మండలకేంద్రంలో సాయిబాబా ఆశ్రమంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో స్వాములకు నిర్వహించే అన్న ప్రసాద వితరణకు ఒక లక్ష ఇస్తానని ఆయన ప్రకటించారు. మండలకేంద్రంలో సాయిబాబా ఆశ్రయంలో ఆదివారం సర్పంచ్ భైరం లక్ష్మీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపురారం మండల కేంద్రాం లో సాయిబాబా ఆశ్రమంలో ప్రతి సంవత్సరం కార్తీకమాసాన్ని పురస్కరించుకొని స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో భైరం కృష్ణ, అనుముల సుధాకర్ రెడ్డి, బచ్చలకూరి వెంకన్న, వాటర్ ప్లాంట్ రాంబాబు, ఇండ్ల ఎల్లయ్యస్వామి, అయ్యప్ప, ఆంజనేయ స్వామి మాలలు ధరించిన స్వాములు ఉన్నారు.

మాజీ ఎంపీటీసీని పరామర్శించిన డిప్యూటీ కమీషనర్ ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి

వైద్యఖర్చుల కోసం రూ. 35 వేలు ఆర్థికసాయం

త్రిపురారం, నవంబర్ 15(విజన్ఆంధ్ర):



అంజనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ కొడవత్ గోపాల్ ఆరోగ్య పరిస్థితి బాగా లేదు. ఈ విషయం తెలుసుకున్న హైదరాబాద్ డిప్యూటీ కమీషనర్ ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పాల్తితండాలోని ఆయన నివాసానికి వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల కోసం రూ.35 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదన్నారు. అందులో భాగంగానే గోపాల్ కుటుంబానికి తన వంతు ఆర్థిక సాయం అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలాయిగూడెం సర్పంచ్ వట్టికోటి మధు, మడుపు కొండల్, గణేష్, ప్రతాప్, బాబు, గడ్డం లింగయ్య, బుర్రి ఎల్లయ్య, రవి, వెంకట్, ప్రసాద్, రఘురాం, శ్రీను, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

చిట్యాల నవంబర్ 15(విజన్ ఆంధ్ర);

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి (ఎస్ఎస్సీ) మిలీనియం బ్యాచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. తమతో కలిసి చదువుకున్న మిత్రురాలు సామిడి ప్రేమలత అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబానికి అండగా నిలిచారు. ప్రేమలతకు ఇద్దరు కుమార్తెలు ఉండటంతో ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా తోటి స్నేహితులందరూ కలిసి రూ.66 వేల ఆర్థిక



సహాయాన్ని సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ప్రేమలత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి తమతో కలిసి చదువుకున్న ప్రేమలత మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి తామంతా ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఇద్దరు కుమార్తెలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో మిత్రురాలి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.

శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు...



రామన్నపేట నవంబర్ 15(విజన్ ఆంధ్ర)

రామన్నపేట పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో అదివారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించిన్నాట్లు. ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ తెలిపారు.

పట్టణ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు బాగుండాలని కోరుతూ ఈ సామూహిక వ్రత పూజలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆలయ పూజారి ఎం శ్రీనివాస్ చార్యులు వ్రత పూజల అనంతరం దంపతులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉపేందర్ జానకి, కొంపెల్లి సురేష్ సుమలత, బాసరాజు అశోక్ కుమార్ ఇందు , తాటికొండ కిరణ్ కుమార్ స్వాతి,లవణం నరేందర్ పావని, లవణం బాలు భావన, సోమ నరసింహ చారి,గంజి నరేష్, కామిశెట్టి రాధా కిషన్, మంజుల, ఆదిలక్ష్మి, గంగుల రమ్య,

సింధు,ఉష, దివ్య, జ్యోతి, హర్షిని, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

--- అజీంపేట సర్పంచ్ లింగస్వామి యాదవ్

అడ్డగూడూరు, నవంబరు 15 (విజన్ ఆంధ్ర):

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సర్పంచ్ కన్నెబోయిన లింగస్వామి యాదవ్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని అజీంపేటలో మహిళా సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన (ఐకెపి) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతుల సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోగుల మహేష్ గౌడ్, మహిళ సంగం అధ్యక్షురాలు బొమ్మగాని పద్మ, విఓఏ కన్నెబోయిన మమత, సీసీలు యాదయ్య, ప్రసాద్, మహిళా సంఘం సభ్యులు పార్వతమ్మ, లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు వెంకన్న, మహేష్, వెంకటేష్, మల్లేష్, వెంకన్న, లింగస్వామి రేషన్ డీలర్ సుధాకర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రికి పోటెత్తిన భక్తులు

-ధర్మదర్శనానికి 2.30 గంటలు.. ప్రత్యేక దర్శనానికి గంటన్నర

-పుష్కరిణిలో పుణ్యస్నానాలు.. సత్యనారాయణ వ్రతాలతో సందడి

యాదగిరిగుట్ట,నవంబర్ 15(విజన్ఆంధ్ర) పంచనారసింహులు కొలువైన యాదాద్రి పుణ్యక్షేత్రం ఆదివారం భక్తజన సందోహంతో పోటెత్తింది. సెలవురోజు కావడంతో శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే కుటుంబ సమేతంగా కొండపైకి చేరుకున్న భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఎటుచూసినా భక్తులే కనిపించడంతో యాదగిరికొండ జనసంద్రంగా మారింది.భక్తుల తాకిడి పెరగడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ఘాట్‌రోడ్డు కిక్కిరిశాయి. స్వామివారి దర్శనానికి భక్తులు





గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వచ్చింది. ధర్మదర్శనానికి సుమారు రెండున్నర గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంటన్నర సమయం పట్టింది.మరోవైపు భక్తులు కొండకింద లక్ష్మీపుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించగా, మరికొందరు శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో యాదాద్రి క్షేత్రం ఆద్యంతం ఆధ్యాత్మిక సందడిని సంతరించుకుంది.

పెన్ పహాడ్ ని 'తీవ్ర కరువు మండలం'గా ప్రకటించాలి

కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నరేందర్ డిమాండ్

పెన్‌పహాడ్, నవంబర్ 15(విజన్ ఆంధ్ర): వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయిన పెన్‌పహాడ్ మండల రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పోనుగోటి నరేందర్ మండిపడ్డారు. మండలంలోని తీవ్ర కరువు పరిస్థితులను విస్మరించి, కేవలం 'మధ్యస్థ కరువు మండలం'గా ప్రకటించడం అత్యంత దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పోనుగోటి నరేందర్ మాట్లాడుతూ మండలంలోని రైతులు



ఎదుర్కొంటున్న దయనీయ స్థితిని కళ్లకు కట్టినట్లు వివరించారు. "ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే అన్నదాతలు గుండెలు బాదుకుంటున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇంతటి విపత్కర పరిస్థితులు నెలకొన్నప్పటికీ, అధికారులు క్షేత్రస్థాయి వాస్తవాలను సరిగ్గా అంచనా వేయడంలో విఫలమయ్యారు" అని ఆయన విమర్శించారు.మధ్యస్థ కరువు మండలంగా గుర్తించడం వల్ల రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, రుణ రీషెడ్యూల్ వంటి కీలక ప్రయోజనాలలో భారీగా కోత పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను, ఆర్థిక నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఎలాంటి జాప్యం చేయకుండా పెన్‌పహాడ్ మండలాన్ని 'తీవ్ర కరువు మండలం' జాబితాలోకి మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసి, అన్నదాతలను ఆదుకోవాలని నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్వర్ణ గిరిలో వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం.

భువనగిరి నవంబర్ 15(విజన్ ఆంధ్ర): కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం ఆలయంలోని అష్టలక్ష్మి మంటపంలో కార్తీక దామోదర హవనము నిర్వహిస్తారు.అనంతరం వైభవ మంటపంలో సత్య నారాయణ వ్రతం నిర్వహించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు



సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం సంధ్య వేళ ఆలయ ధ్వజస్తంభమునకు మోక్ష నారాయణ దీపాన్ని వెలిగిస్తారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

తాటి బెల్లం టీ పాయింట్ ప్రారంభం

చిట్యాల నవంబర్ 15(విజన్ ఆంధ్ర);



నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపల్ పదవ వార్డుకు చెందిన సిలువేరు రిశ్వంత్ నూతనంగా ఏర్పాటు చేసిన తాటి బెల్లం కాఫీ,టీ పాయింట్ ను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మండే సైదులు,చిట్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,కౌన్సిలర్లు నిమ్మనగోటి శ్రీనివాస్,ఎస్కే షబానా అజీముద్దీన్,జిట్ట బొందయ్య,ఆగు అశోక్ యాదవ్,నర్సిరెడ్డి,రుద్రారపు కిష్టయ్య,బాలకృష్ణ,నాలావత్ కృష్ణ,బులుగూరి సైదులు,జిట్ట శేఖర్,చెరుకు బాలు,తోటకూరి అనిల్,రావుల శివ,మద్ది మధు,జమాస్ల చందు,ఎండీ ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాల యాదయ్య మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు....

రామన్నపేట, నవంబర్ 15(విజన్ ఆంధ్ర) రామన్నపేట పట్టణంలో నిరుపేద మిర్యాల యాదయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాండు, విషయం తెలుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదయ్య మృత దేహాన్నిసందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుటుంబానికి రామన్నపేట మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ 5వేలరూపాయాల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, నాయకులు ఎండి,అక్రమ్,ఎండి, నసార్, బండ లింగస్వామి, కక్కరేణి రవీందర్, ఆముద లక్ష్మణ్, ఈతపుల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నాయకులు మల్లం మల్లేషంపుట్టినరోజు వేడుకలు...

రామన్నపేట, నవంబర్ 15(విజన్ ఆంధ్ర)



మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లం మల్లేశంపుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రహదారి బంగ్లాలు కేక్ కట్ చేసి,మల్లం మల్లేశంకుపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు,ఎండి జమీరుద్దీన్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, నాయకులు బొడ్డు సురేందర్రావు, గోదాస్ శ్రీమన్నారాయణ,నోముల చిరంజీవి,ఆముద లక్ష్మణ్, కక్కిరేణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ కళలకు పుట్టినిల్లు ఎర్ర పహాడ్ గ్రామం..



యక్షగానం,ఒగ్గు కథలకు,భజన, కోలాటాలకు నిలయం..

అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తున్న గ్రామ యువత..

నూతనకల్, నవంబర్ 15 (విజన్ ఆంధ్ర)

గ్రామీణ కళలకు పుట్టినిల్లుగా యక్షగానం,ఒగ్గు కథలకు, భజన కోలాటాలకు నిలయంగా మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామం విరాజిల్లుతోంది.గత 60 సంవత్సరాల నుండి ఎంతోమంది యక్షగాన కళాకారులు గ్రామంలో వ్యవసాయ పనులు



చేసుకోవడంతో పాటు కలలను సైతం మర్చిపోకుండా తాము చేసిన కష్టాన్ని మరిచిపోవడానికి ప్రతిరోజు సంగీత కచేరీలను ఏర్పాటు చేసుకొని గ్రామంలో రైతులకు ఉత్సాహాన్ని అందించే దిశగా ప్రయత్నం చేసేవారు.విధిగా రెండు మూడు నెలలకు ఒకసారి యక్షగాన ప్రదర్శనలను ప్రదర్శించేవారు. గ్రామ ప్రజలంతా తెల్లవారులు కూర్చుని ఆ ప్రదర్శనను తిలకించేవారు.యక్షగాన గురువుగా గ్రామానికి చెందిన గుర్రం హరిచంద్ర గౌడ్ ఎనలేని సేవలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.వారు అనేక ప్రదర్శనలు ఇవ్వడమే కాకుండా ఎంతోమంది శిష్యులను యక్షగాన కళాకారులుగా తీర్చిదిద్దినట్లు పేరొందారు.అదేవిధంగా గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు,గురువు బండారు పెంటయ్య తాను జీవించి ఉన్న కాలమంతా ఎంతోమంది ఒగ్గు కథ కళాకారులను తయారుచేసి తన సేవలను అందించారు.ఇదియే కాకుండా గ్రామంలో రామ భజన కళాకారులకు ప్రసిద్ధి ఎర్ర పహాడ్ గ్రామం.ప్రతి సంవత్సరం 41 రోజులు మండల కాలం రామ భజన నిర్వహించి ప్రతిరోజు అఖండ జ్యోతిని గ్రామంలో ప్రదర్శింప చేసి మండల కాలం పూర్తి అయిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి రామ భజనను ముగించడం ఇక్కడి ప్రతీక.ఈ భజన



పసుల అవిలయ్య,శీలం పెంటయ్య, అనంతుల జానకి రాములు ల పర్యవేక్షణలో నిర్వహించేవారు.అదేవిధంగా జడ కొప్పు కోలాటం ను వేసే కళాకారులకు సైతం ఈ గ్రామమే ప్రసిద్ధి చెందినట్లు కళాకారులు చెబుతున్నారు. భాగవతం, డ్రామా, సాంస్కృతిక నృత్యాలు నిర్వహించడంలో జలగం వెంకటేశ్వర్లు గురువుగా ప్రసిద్ధి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.ఇలాంటి అనేక రకాల కళలలో ప్రావీణ్యం పొంది ఎంతోమంది కళాకారులను తయారు చేసినటువంటి తమ గురువులు కీర్తిశేషులు అయినప్పటికీ వారి అడుగుజాడల్లో నడుస్తూ కలలకు ప్రాణం పోస్తూ అంతరించిపోతున్న కలలకు జీవం పోస్తూ నేటికీ తమ గ్రామ కలలను ముందుకు తీసుకు వెళుతున్న యువతను గ్రామస్తులు కొనియాడారు.దానికి నిదర్శనమే ఇటీవల గ్రామంలో ప్రదర్శించిన "మాయ సుభద్ర" నాటకం.నాటిక ప్రదర్శించిన కళాకారులచే విజన్ ఆంధ్ర ప్రతినిధి ముచ్చటించగా మేము చాలా కాలం నుండి మా గురువులు నేర్పిన విద్యను ప్రదర్శిస్తూ తమదైన జీవితంలో ముందుకు సాగుతూ ఆనందంగా గడుపుతున్నట్లు వారు తెలిపారు.శ్రీకృష్ణార్జున విజయం,లవకుశ, బాలనాగమ్మ,సతీ సావిత్రి, కర్ణవద,హరిశ్చంద్ర వంటి నాటకాలను ప్రదర్శించినట్లు వారు తెలిపారు.ఇలాంటి కలలు అంతరించిపోకుండా నేటి





యువతకు ఈ ప్రదర్శనలను నేర్పించి కలలకు జీవం పోసినట్లు వారు తెలిపారు.కానీ ఇలాంటి కళాకారులకు ప్రభుత్వం నుంచి ఇలాంటి గుర్తింపు లభించలేదని వారు పేర్కొన్నారు.ఇటీవల మాయ సుభద్ర నాటకం ప్రదర్శించిన కళాకారులలో గుర్రం సత్యనారాయణ,పసుల మల్లయ్య,అవిలయ్య,లింగాల శంకర్,ముత్యం యాదయ్య, అనంతుల రాఘవులు,నూకల మల్లయ్య,దంతాల వెంకటయ్య,దంతాల ఇద్దప్ప, వీరికి సహాయకులుగా జలగం యాగనందం,లింగాల రామచంద్రయ్య,లింగాల సతీష్,గుర్రం యాదగిరి గౌడ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్,గౌడిచర్ల దిలీప్,గౌడిచర్ల నరేష్,లింగాల సత్తయ్య లు వ్యవహరించినట్లు గ్రామ కళాకారులు తెలిపారు. ఇలాంటి ప్రసిద్ధి చెందిన, నిలయంగా మారిన ఎర్ర పహాడ్ గ్రామ కళాకారులకు ప్రభుత్వం నుండి,కళాకారుల అభివృద్ధి సంఘం నుండి సహాయ సహకారాలు లభిస్తే బాగుంటుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

మాదిగ ఉద్యోగుల సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కొండపల్లి సురేష్ మాదిగ నియామకం

భువనగిరి నవంబర్ 15(విజన్ ఆంధ్ర)

మాదిగ ఉద్యోగుల సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జిల్లా కేంద్రంలోని వందన హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి సైదులు మాదిగ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మంద దేవేంద్రప్రసాద్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు మల్లెపాక వెంకన్న మాదిగ, ఫాల్వాయి ఎంకన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు చేబర్తి యాదగిరి మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వీ. కృష్ణ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత జాన్వీల్సన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు గత జూలై నెలలో పాత జిల్లా కమిటీని రద్దు చేసిన నేపథ్యంలో, తిరిగి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల సాధన, సమాజ అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన పోరాటాలు, గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నూతన కమిటీ నిర్వహించాల్సిన బాధ్యతలు, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా



నలుమూలల నుంచి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం

జిల్లా అధ్యక్షులు కొండపల్లి సురేష్ మాదిగ

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్: కత్తుల కుమార్ మాదిగ. జనరల్ సెక్రెటరీ: గడ్డం గిరిబాబు మాదిగ

కోశాధికారి: దేశపాండ్య భరత్ మాదిగఅడిషనల్ సెక్రెటరీ: చీమల ఆంజనేయులు మాదిగ

ఉపాధ్యక్షులు: ఊదరి రిష్ కుమార్ మాదిగ, కోకో వేణుమాధవ్, సీహెచ్ వేణు మాదిగ.భువనగిరి పట్టణ అధ్యక్షులు: పొట్ట శ్రీనివాస్ మాదిగ.

ముఖ్య సలహాదారులు

భైరపాక జగదీష్ మాదిగ- సిల్వర్ మహేష్ మాదిగనాగమల్లు మాదిగ- బోయ మల్లేష్ మాదిగ,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కొండపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగ ఉద్యోగుల ఐక్యతను బలోపేతం చేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం, సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సమాఖ్య అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు గట్టు మల్లయ్య మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ, బోయ రాములు, తొంట సత్యనారాయణ మాదిగ, బొడ్డు కృష్ణయ్య మాదిగ, సురేష్ మాదిగ, కిరణ్ మాదిగ, అంబేద్కర్ మాదిగ, వేణు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం బాల్ రెడ్డి గ్రామ సర్పంచ్

బీబీనగర్: 15/నవంబర్ (విజన్ ఆంధ్ర)



మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గ్రామానికి చెందిన బింగి లింగమ్మ నూతన గృహప్రవేశ వేడుకలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జాన సత్యనారాయణలు లింగమ్మ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా చీరను బహుకరించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ,మాజీ సర్పంచ్. గడ్డం బాల్ రెడ్డి, వార్డు సభ్యులు అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు, మాజీ వార్డు సభ్యులు బోయపల్లి రాజశేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి

బిబిమహేష్ కృష్ణ సేవా సమితి

భువనగిరి నవంబర్ 15(విజన్ ఆంధ్ర):

వెండి తెర సూపర్ స్టార్, మాజీ పార్లమెంటు సభ్యులు ఘట్టమనేని కృష్ణ నాలుగో వర్ధంతిని ఆదివారం భువనగిరి లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద "రాష్ట్ర మహేష్ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాష్ట్ర మహేష్ కృష్ణ సేవా సమితి కో- ఆర్డినేటర్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు మాట్లాడుతూ పద్మభూషణ్ అవార్డు గ్రహీత, సూపర్ స్టార్ కృష్ణ, సినిమా పరిశ్రమలో మొట్టమొదటి సారిగా కలర్ మరియు డాల్బీ సిస్టం, మరియు 70 ఎంఎం స్క్రీన్ సిస్టమ్ లను ప్రేక్షకులకు పరిచయం చేసిన కృష్ణ ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయాడని ఆయన అన్నారు. తెలుగు



చిత్ర పరిశ్రమలో ప్రేక్షకులకు నచ్చే విధంగా నటించడం, పౌరాణిక, సామాజిక పాత్రలకు ప్రాణం పోశారని ఆయన అన్నారు. అల్లూరి సీతారామ రాజు సినిమాలో స్వాతంత్ర్య పోరాట యోధుడు గా, ఈనాడు సినిమాలో సామాజిక విప్లవ వీరుడు గా ఆయన నటనా ప్రతిభను చాటాయన్నారు. సూపర్ స్టార్ కృష్ణ, సుమారు 300 లకు పైగా చిత్రాల్లో నటించి, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గొప్ప పేరు తెచ్చుకున్న నటుడు సూపర్ స్టార్ కృష్ణ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కరువు ఏర్పడినప్పుడు, తుఫాన్ ప్రభావంతో ప్రజలు బాధపడుతున్న సమయంలో ఎన్నో విరాళాలు ఇచ్చి ఆదుకున్న గొప్ప నాయకుడు సూపర్ స్టార్ కృష్ణ అని అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహ, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి షరీఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా మహేష్ కృష్ణ సేవాసమితి ప్రధాన కార్యదర్శి కానుకుంట్ల రమేష్ కోటి, వైస్ ప్రెసిడెంట్ నీల ఆంజనేయులు, సూపర్ స్టార్ కృష్ణ సేవా సమితి నాయకులు పోకల యాదగిరి, నాయకులు సిరికొండ శివకుమార్, గుమిడెల్లి రమేష్, ప్రభాకర్, వల్లపు పర్వతాలు, తంబాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ.. ఉసిరి వృక్షం కింద సత్యనారాయణ స్వామి వ్రతం

గ్రామ సర్పంచ్ కడెం పాండురంగం.....

బీబీనగర్: 15/నవంబర్ (విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలోని కొండమడుగు గ్రామంలో ఘనంగా కార్తీక వనభోజనాలు -- మానవ విలువలు, భగవద్గీత గొప్పతనంపై సత్సంగం

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కొండమడుగు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరి వృక్షం కింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని



నిర్వహించడంతో పాటు కార్తీక వనభోజనాలను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ భవానీ శంకర్ హాజరై మానవ విలువలు, భగవద్గీత గొప్పతనం, నైతిక జీవన విధానం గురించి భక్తులకు వివరించారు. సత్సంగం ద్వారా ఆధ్యాత్మిక సందేశాలను అందించి ప్రతి ఒక్కరూ ధర్మబద్ధమైన జీవనం సాగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడెం పాండురంగం, ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్, బీబీనగర్ మాజీ జెడ్పీటీసీ భాషబోయిన పెంటయ్య, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, కడెం లత రాజేష్ బాబు, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్, వాకిటి సంజీవరెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కడెం సాయిలు, చింతల సుదర్శన్ రెడ్డి, శివరాం రెడ్డి, రాజమల్లేష్, రంగ సుదర్శన్ గౌడ్, గోపాల్ చారి, శివలక్ష్మి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలల ప్రజావాణి ని సద్వినియోగం చేసుకోవాలి

-కొడారి వెంకటేష్

భువనగిరి నవంబర్ 15(విజన్ ఆంధ్ర):

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఈనెల 16 సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో జరిగే "ప్రత్యేక బాలల ప్రజావాణి" లో సమస్యలపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసి, సమస్యలను పరిష్కరించుటకు పేరెంట్స్ మరియు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా "జవహర్ బాల్ మంచ్" చైర్మన్ కొడారి వెంకటేష్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పిల్లల పక్షపాతి, మన తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 న "పిల్లల గ్రామసభలు" ఏర్పాటు చేసి, సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేసిన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, మరియు అధికారులకు బాలలందరి పక్షాన ధన్యవాదాలు



తెలిపారు. అలాగే సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగే పిల్లల ప్రత్యేక ప్రజావాణిలో బాలల సమస్యలపై కలెక్టర్ అనురాగ్ జయంతి కి వినతిపత్రాలు అందజేసి, సమస్యలను పరిష్కరించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ప్రధానంగా పిల్లలు ఎదుర్కొంటున్న బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, పిల్లల డ్రాఫౌట్, శారీరక, మానసిక వేదింపులు, ఆర్పన్, సెమీ ఆర్పన్ పిల్లలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యల్ని గుర్తించి, కలెక్టర్ మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ/ ప్రైవేట్ పాఠశాలల/ కళాశాలల విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, సౌకర్యాలు, నీటి సమస్యలు, పాఠశాలల్లోని ఉపాధ్యాయుల కొరత , నాణ్యమైన విద్య, పౌష్టికాహారం తదితర అంశాలపై కలెక్టర్ కు నేరుగా కలిసి విన్నవించుకునే అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన...బొక్క జైపాల్ రెడ్డి రాచమల్ల శ్రీనివాసులు. మల్లగారి శ్రీనివాస్....

బీబీనగర్: 15/నవంబర్ (విజన్ ఆంధ్ర)



ఈరోజు కె ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో బీబీనగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకులు టంటం గణేష్-మానస గార్ల వివాహ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ నూతన వధువరులను ఆశీర్వదించడం జరిగింది ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ సర్పంచులు. మండల. యూత్ వింగ్ నాయకులు పాల్గొన్నారు

యరగండ్లపల్లి సర్పంచ్‌కు జాతీయ ఉత్తమ పురస్కారం

దిల్లీలో ప్రదానం చేసిన బహుజన సాహిత్య అకాడమీ

గ్రామ కీర్తిని జాతీయ స్థాయిలో చాటిన వల్లంల సంతోష్ యాదవ్

మర్రిగూడ, నవంబర్ 15(విజన్ ఆంధ్ర):



యరగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్‌కు ప్రతిష్ఠాత్మక 'జాతీయ ఉత్తమ సర్పంచ్' పురస్కారం లభించింది.ఆదివారం న్యూదిల్లీలోని కరోల్‌బాగ్ గద్వాల్ భవన్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, సామాజిక సేవ, ప్రభుత్వ పథకాల అమలులో ఆయన చూపిన ప్రత్యేక చొరవకు ఈ గుర్తింపు దక్కింది. బాధ్యతలు చేపట్టిన రోజే గ్రామానికి అంబులెన్స్ సమకూర్చడంతో పాటు ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, రైతు సంక్షేమ కార్యక్రమాలను ఆయన సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఇటీవల కేంద్ర బృందం సైతం గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి పనులను ప్రశంసించింది. జాతీయ స్థాయిలో పురస్కారం లభించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విజన్ ఆంధ్ర' అక్షర బాణం.. సందిగ్ధతకు పడింది తాళం.. సర్పంచుల ఐక్యతా గీతం!

-ఆగస్టులో వేసిన సూటి ప్రశ్న.. నవంబర్‌లో కలిగిన చలనం
-అడ్డంకులన్నీ దాటి ఏకగ్రీవంగా కొలువుదీరిన కొత్త కమిటీ
-అధ్యక్షుడిగా నాతాల వెంకటరెడ్డి.. ప్రధాన కార్యదర్శిగా ఇటుకల శ్రీను
-గ్రామాల ప్రగతే ధ్యేయంగా ఒక్కటైన పెన్ పహాడ్ సర్పంచులు







పెన్ పహాడ్, నవంబర్ 15 (విజన్ ఆంధ్ర):
నిద్రపోతున్న వ్యవస్థను తట్టిలేపడం, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడం 'విజన్ ఆంధ్ర' నైజం. అక్షరం ఆయుధంగా మారితే ఫలితం ఎలా ఉంటుందో పెన్ పహాడ్ మండల సర్పంచుల ఫోరం ఎన్నికల విషయంలో మరోసారి స్పష్టమైంది. ఏడాది కావస్తున్నా అడుగు ముందుకు పడని ఫోరం ఎన్నికల సందిగ్ధతను ఎత్తిచూపుతూ, "ఇక్కడే ఎందుకీ జాప్యం?" అంటూ గత ఆగస్టులో 'విజన్ ఆంధ్ర' ప్రచురించిన సంచలన కథనం మండల రాజకీయాల్లో పెను కదలిక తెచ్చింది. పొరుగు మండలాలన్నీ ముందుకు సాగుతుంటే, పెన్ పహాడ్‌లో నెలకొన్న స్తబ్ధతపై 'విజన్ ఆంధ్ర' సంధించిన ప్రశ్నలు అటు అధిష్టానాన్ని, ఇటు సర్పంచులను ఆలోచింపజేశాయి. ఫలితంగా, అన్ని అనుమానాలకు తెరదించుతూ పెన్ పహాడ్ మండల సర్పంచులంతా ఐక్యతా రాగం ఆలపించారు. మండల కేంద్రంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని తమ సత్తా చాటారు. ఈ ఎన్నికల్లో ఫోరం అధ్యక్షులుగా నాతాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇటుకల శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా ముత్తినేని శ్రీను, భూక్య జామా నాయక్, ఓగ్గు రవి, కార్యదర్శిగా పోనుగోంటి నరేందర్ , కోశాధికారిగా ధారావత్ కవిత రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాతాల వెంకటరెడ్డి, ఇటుకల శ్రీను మాట్లాడుతూ.. ఒంటరి పోరాటం కంటే అందరం కలిసి ఒకే గొంతుకగా నిలిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, అన్ని గ్రామాల సర్పంచుల సహకారంతో గ్రామాల సమగ్రాభివృద్ధికి, నిధుల సాధనకు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడానికి తమ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో లింగాల సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి, గూడెపుకుంట లచ్చి రామ్ నాయక్, ధూపహాడ్ నన్నెపంగా కమలమ్మ, మహమ్మదాపురం కొండేటి మౌనిక పవన్, సింగారెడ్డి పాలెం ఒగ్గు కిరణ్ కుమార్, చిన్న గారెకుంట వసంత శ్రీనివాస్, చిన్న సీతారాం తండా చందూలాల్, పొట్లపహాడ్ మేకపోతుల లింగయ్య, మొరసకుంట హుస్సేన్, అనాజిపురం అనుముల పూరి నాగయ్య, తంగిళ్ళగూడెం వెంకటేశ్వర్లు, అనంతరం శోభ శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

నేడు బట్లపల్లిలో భూ రీ-సర్వేపై అవగాహన సదస్సు

మర్రిగూడ, నవంబర్ 15(విజన్ ఆంధ్ర):



మండలంలోని బట్లపల్లిలో భూ రీ-సర్వే ప్రక్రియపై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు బట్లపల్లి ఫంక్షన్ హాల్‌లో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామంలో మొదటి దశ రీ-సర్వే పూర్తయిన నేపథ్యంలో, భూముల వివరాలతో కూడిన ఫారం-12 నోటీసులను ఇప్పటికే రైతులకు పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు.సర్వే వివరాలపై ఉన్న అనుమానాలు, భూ విస్తీర్ణంలో తలెత్తిన వ్యత్యాసాలను నివృత్తి చేసేందుకు చందూరు ఆర్డీవో సదస్సుకు హాజరై రైతులతో నేరుగా ముఖాముఖి నిర్వహించనున్నట్లు వివరించారు.బట్లపల్లి గ్రామ రైతులందరూ తమకు జారీ అయిన ఫారం-12 నోటీసులు, సంబంధిత భూ దస్త్రాలతో విధిగా హాజరై సందేహాలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సూచించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,

15/నవంబర్ (విజన్ ఆంధ్ర)
బీబీనగర్ వాస్తవ్యులు టంటం గణేష్ వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, సర్పంచ్ పంజాల



శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టంటం రాఘవేంద్ర, ఉప సర్పంచ్ గోలి నరసింహ రెడ్డి,వార్డు సభ్యులు మంగ అశోక్, నెల్లుట్ల శ్రీశైలం,బుర్రి సుదర్శన్ ,సోమ శివ,కట్ట వినోద్, నెల్లుట్ల సుధాకర్, కాసుల మహేష్,పిట్టల శ్రీనివాస్ రోడ్డ శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యుల బెండే ప్రవీణ్, సామల వేణు, ఉప్పలంచి శ్రీకాంత్, గోరుకంటి నరేష్, కాసుల సాయి,గోరుకంటి మహేష్ తది తరులు పాల్గొన్నారు

జనార్దన్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి..

నూతనకల్,నవంబర్ 15 (విజన్ ఆంధ్ర)



మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ సహాయం జనార్దన్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వారి మృతి దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి,నాగం సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రామ సహాయం మమత అనుప్ రెడ్డి ,గుగులోతు కృష్ణ నాయక్, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, పచ్చిపాల వెంకన్న,బంటు బ్రి, రవి,రాజు, రాము, వెంకటేష్, లింగన్న, గణేష్, అశోక్, సుధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల హక్కుల కోసం ఎర్రజెండా పోరాట వారసత్వాన్నికాపాడుకోవాలి:

కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు



దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్య సంస్థలు,లౌకిక విలువలను బలహీనపరిచే విధానాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని విమర్శించారు.మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు సాగించిన పోరాటంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని గుర్తుచేశారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల రైతులకు నష్టం కలిగే ప్రమాదం ఉందని,ఆ ఒప్పందాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.
రైతు ఆత్మహత్యలు ఆగాలంటే విధానాలు మారాలి
ఎన్సీఆర్బీ గణాంకాల ప్రకారం గత 12 ఏళ్లలో దేశంలో లక్షన్నర వ్యవసాయ సంబంధిత ఆత్మహత్యలు నమోదయ్యాయని ప్రస్తావించారు.పంట నష్టానికి అందుతున్న పరిహారం సరిపోవడం లేదని, బీమా కంపెనీలు లాభాలు పొందుతున్నాయని విమర్శించారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.
భూసంస్కరణలు చేపట్టాలి
దేశంలో భూమి పంపిణీలో అసమానతలు పెరుగుతున్నాయని,20 శాతం గ్రామీణ కుటుంబాల చేతుల్లో 75 శాతానికి పైగా భూమి కేంద్రీకృతమైందని అన్నారు. భూగరిష్ట పరిమితి చట్టాలను పకడ్బందీగా అమలు చేసి, భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయాలని కోరారు.
మహిళలను రైతులుగా గుర్తించాలి
వ్యవసాయ పనుల్లో సగానికి పైగా మహిళలు భాగస్వాములవుతున్నా వారికి రైతులుగా గుర్తింపు లభించడం లేదన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో వారిని కుటుంబ సహాయకులుగా పేర్కొనడం సరికాదని, భూమిపై హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.
ఆదివాసీల హక్కులను కాలరాయొద్దు
అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో లక్షలాది హెక్టార్ల సాగుభూమిని సేకరిస్తూ రైతులను నిర్వాసితులను చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామసభల అధికారాలను గౌరవించాలని, అటవీ హక్కుల చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ బహిరంగ సభలో ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు,వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన డెలిగేట్స్, వివిధ ప్రజా సంఘాల జాతీయ,రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా ఎస్సీ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కానుకుంట్ల రమేష్ నియామకం

భువనగిరి నవంబర్ 15(విజన్ ఆంధ్ర):



భువనగిరి పట్టణానికి చెందిన కానుకుంట్ల రమేష్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ మరియు జిల్లా అధ్యక్షులు చెరుకు వెంకటేష్ లు నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు .కానుకుంట్ల రమేష్ గతంలో బాల్యం నుండి స్వయంసేవక్ , ఏబీవిపీ కళాశాల కార్యదర్శిగా కళాశాల అధ్యక్షునిగా నగర సంయుక్త కార్యదర్శిగా తెలంగాణ విద్యార్థి ఉద్యమాలు చురుగ్గా పాల్గొన్నారు బీజేవైఎం భువనగిరి పట్టణ కార్యదర్శిగా, పట్టణ ఉపాధ్యక్షుడిగా మరియు పట్టణ అధ్యక్షునిగా రెండు పర్యాయాలు నిర్వహించారు ప్రస్తుతం ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కావడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కానుకుంట్ల రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు పార్టీకి కృతజ్ఞతలు దళిత సామాజిక వర్గంలో జరుగుతున్న అన్యాయాలపై ఎదిరిస్తూ ఉద్యమాలు చేస్తూ ఎస్సీ లకు సంబంధించిన ప్రతి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వమే ఉద్యమాలు చేస్తూ దళిత అభివృద్ధికి సహకరిస్తారని పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ జాతీయవాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానని మరియు నా నియామకానికి సహకరించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ కి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చెరుకు వెంకటేష్ కి బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ కి , పాశం భాస్కర్ కి, పోతంశెట్టి రవీందర్ కి జగన్మోహన్ రెడ్డి కి, మాయ దశరథ కి,యాది రెడ్డి కి పట్నం శ్రీను కి, మేడ్ కోటేష్ కి రత్నపురం బలరాంకి పట్నం కపిల్ కి కోళ్ల బిక్షపతి కి జేనపెల్లి శ్యాంసుందర్ రెడ్డి కి, చందా మహేందర్ గుప్తా కి, నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి కి, సుర్వి శ్రీనివాస్ గౌడ్ గారికి, నా నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కుల బాంధవులకు నా తోటి కార్యకర్తలకు నా మిత్రులకు నా శ్రేయోభిలాషులకు నా తమ్ముళ్లు అందరికీ కూడా పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు -- పుస్తక ప్రదర్శన

భువనగిరి నవంబర్ 15(విజన్ ఆంధ్ర):

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవేస్ చిస్తీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, టీజీవో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మరియు జిల్లా జేఏసీ చైర్మన్ మందాడు ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ మాట్లాడుతూ, పాఠకుల కోసం వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో యువత మరియు విద్యార్థులు కేవలం మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా, పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకొని జ్ఞానాభివృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను అధ్యక్షులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్ , ఎనబోయిన ఆంజనేయులు , బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , బీజేపీ సీనియర్ నాయకులు చందా మహేందర్ గుప్తా , డీసీసీ జనరల్ సెక్రటరీ ఎండి మజహర్ , మాజీ కౌన్సిలర్



రెడ్డికాడి భగత్ , సీపీఐ జనరల్ సెక్రటరీ శోభన్ , ఇమ్రాన్ మరియు సీనియర్ సిటిజన్లు జంపాల అంజయ్య , బాలేశ్వర్ , అక్కినపల్లి నరసింహా రావు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రంథాలయ ఉద్యోగులు మరియు పాఠకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వృద్ధులకు అన్నదానం.. పాలవరంలో రవి జన్మదిన వేడుకలు.

కోదాడ, నవంబర్ 15 (విజన్ ఆంధ్ర):



ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ రవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు ఆదివారం మునగాల మండలం ముకుందాపురంలోని ఇందిరా వృద్ధాశ్రమంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు భోజనం అందించారు. అనంతరం పాలవరం గ్రామంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పాలవరం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల సభ్యుడు ఉయ్యాల వీరయ్య గౌడ్ మాట్లాడుతూ రవి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ పేద వర్గాలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. దేవాలయాలు, విద్యాలయాల అభివృద్ధికి సైతం సహాయ సహకారాలు అందిస్తూ సమాజ సేవలో ముందుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో రవి అభిమానులు పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో వివాహ వేడుకకు హాజరైన.... మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.....

బీబీనగర్: 15/నవంబర్ (విజన్ ఆంధ్ర)



ఉదయపూర్‌లో గౌతమ్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారి కజిన్ గౌతమ్ రెడ్డి గారి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మద్యం మత్తు.. లారీ రూపంలో మృత్యువు! భర్త బలి.. భార్యకు తీవ్ర గాయలు

భర్త అక్కడికక్కడే మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

గరిడేపల్లి నవంబర్ 14 విజన్

ఆంధ్ర

మద్యం మత్తులో వాహనం నడిపిన డ్రైవర్ నిర్లక్ష్యం ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న దంపతుల జీవితాల్లో లారీ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. భర్త ప్రాణాలు కోల్పోగా, భార్య తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైంది.

మద్యం మత్తులో లారీ నడిపిన డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలైంది. ఈ విషాదకర ఘటన గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని పీర్ల కొట్టం బజార్‌కు చెందిన షేక్ నజీర్, ఆయన



భార్య హుస్సేన్ బీ వంట మాస్టర్లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం దామరచర్ల మండలం కల్లేపల్లిలో జరిగిన ఓ కార్యక్రమానికి వంట చేసేందుకు వెళ్లిన దంపతులు, పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణమయ్యారు.

ఈ క్రమంలో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామ సమీపానికి చేరుకోగానే హుజూర్‌నగర్ నుంచి గరిడేపల్లి వైపు సిమెంట్ లోడుతో వస్తున్న లారీ వారి బైక్‌ను ఢీకొట్టింది. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో షేక్ నజీర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే



మృతిచెందగా, ఆయన భార్య హుస్సేన్ బీ తీవ్రంగా గాయపడ్డారు.

కళ్లముందే భర్త ప్రాణాలు కోల్పోవడంతో భార్య పరిస్థితి విషాదకరంగా మారింది. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబానికి ఈ ప్రమాదం తీరని శోకాన్ని మిగిల్చింది. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమ ప్రాణాలకే కాకుండా అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

మృతుడి తల్లి లాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి: లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

హుజూర్‌నగర్, నవంబర్ 15(విజన్ ఆంధ్ర):





మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన లారీ బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం... హుజూర్‌నగర్‌లోని సీతారాంనగర్ కాలనీకి చెందిన పంగ రేణుక భర్త పంగ నాగరాజు ఆదివారం సాయంత్రం తన స్నేహితుడు సురేందర్‌తో కలిసి బైక్‌పై హుజూర్‌నగర్ నుంచి కోదాడ రోడ్డు వైపు వెళ్తున్నారు.

సాయంత్రం సమయంలో శ్రీ లక్ష్మీ థియేటర్ సమీపానికి చేరుకోగానే, కోదాడ వైపు నుండి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ఒక లారీ వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగరాజు తల, ముఖంపై తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, సురేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పేరు హనుమాన్ అలియాస్ పాషాడు అని తెలిసింది.

మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు హుజూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసారు